# ప్రేమ, కన్నీళ్లు మరియు క్షమాపణ

## లూకా 7:36-50, పరిశీలన

ఇతరులతో కూడ భోజనం చేయడానికి ప్రభువు యిష్టపడ్డారు. ఆయన తన శిష్యులతో భుజించారు (మార్కు 14:14; లూకా 22:15). ఆయన తన స్నేహితులతో భోజనం చేశారు (లూకా 10:38-42; యోహాను 12:1, 2). ఆయన సుంకరులతోను పాపులతోను భోజనం చేశారు (లూకా 5:29, 30). పరిసయ్యులతో సహా ఆయన భుజించారు (లూకా 11:37-54; 14:1-6). మనకు తెలిసినంతమట్టుకు, భోజనానికి రమ్మని పిలిచిన ఆహ్వానాన్ని ఆయన ఎన్నటికిని కాదనలేదు.[1]

పరిసయ్యునితో కూడా భోజనం చేయడానికి ప్రభువు ఆహ్వానింపబడిన తొలిసారిని గూర్చి లూకా 7:36-50 తెలుపుతుంది. ప్రేమ, క్షమాపణలు అనేవాటిమీద హృదయం కరిగిపోయే స్థితికి సంగతులు దారితీసాయి.

### చెప్పుకోతగిన విన్నపం (36ఎ వ. )

"పరిసయ్యులలో ఒకడు తనతో కూడ భోజనము చేయవలెనని అయన నడిగెను" అంటూ కథ ప్రారంభమౌతుంది (36ఎ వ.). పరిసయ్యుని పేరు సీమోను (40, 43, 44 వచనాలు). "అడిగెను" అనేది ఆది భాషలో అవసరతను సూచిస్తుంది. ఆయన ఆ ఆహ్వానాన్ని అంగీకరించేవరకు సీమోను మాటి మాటికి ఆహ్వానించాడు.

క్రీస్తు తనతో భోజనం చేయాలని అతడెందుకు ఆతురతగా ఉన్నాడు? పలురకాలైన ఆలోచనలు చెప్పబడ్డాయి.

ప్రభువంటే పరిసయ్యునికి యిష్టమైయుండవచ్చు. ప్రతి పరిసయ్యుడు ఆయనను ద్వేషించలేదు (యోహాను 7:45-52; లూకా 13:31). వారి సహవాసమును మనం అనుభవిస్తాం గనుక ప్రజలను మన యిండ్లకు ఆహ్వానిస్తాం. ఏదియెలాగున్నా, తరువాత సంభవించిన సంఘటనలను బట్టి, సీమోను ఉద్దేశము అదే అయినట్టు అరుదుగా కన్పిస్తుంది.

అతని ఉద్దేశం యితర పరిసయ్యుల ఉద్దేశము వంటిదే అయి ఉండవచ్చు. ఒక వేళ అతడు ప్రభువుకు వలవేయ ప్రయత్నిస్తుండవచ్చు లేదా ఆయన మీద నేరం మోపడానికి గాను ఏదేని ఒక తప్పు ఆయనయందు పట్టుకోవాలని ఉద్దేశించియుండవచ్చు. ఇలాటి అవకాశమున్న మాట వాస్తవమేగాని, వ్రాయబడిన మేరకు ఆలాటిదేదీ కన్పించదు.

సీమోను ఉద్దేశం చెప్పబడిన రెండింటి మధ్య ఎక్కడో ఉండి ఉండాలి. ప్రభువును తోటి పరిసయ్యులు ఏమి అంటున్నారో అతడు తప్పక వినియుండవచ్చు. ఆ క్రీస్తుకున్న జనాభిమానాన్ని అతడెరిగి ఉండవచ్చు. దీనికి కొంచెం ముందుగా, క్రీస్తు ప్రభువు

నాయీనులో ఉన్నప్పుడు – "మనలో గొప్ప ప్రవక్త బయలుదేరి ఉన్నాడని" ప్రజలు చెప్పుకొంటున్నారు (లూకా 7:16).[2] సీమోను మనస్సులో, "నిజంగా, ఈ మనుష్యుడు ఎవరైయున్నాడు?" అనే ప్రశ్న సందడి చేస్తున్నట్టుంది.

ఆహ్వానించడంలో ఉన్న యితర కారణాలు ప్రతిపాదించబడ్డాయి,[3] అయితే, తన్ను ఆహ్వానించడంలో సీమోను ఉద్దేశం ఏమైయుండినా, ప్రభువుకు మాత్రం అది తెలిసియుండి యుంటుంది (యోహాను 2:25). ఇది మరొక ప్రశ్నకు దారి తీస్తుంది. ఆలాటి మోసయుక్తమైన ఆహ్వానాన్ని క్రీస్తు ఎందుకు అంగీకరించారు? మరల, పలు అవకాశాలు మనస్సుకు వస్తాయి.

తాను ఎవరు ఏమైయున్నారో అనే విషయంలో సీమోను అనిశ్చయంగా ఉన్న సంగతి యేసు ఎరుగును. ఈ విధంగా సీమోనుకు సహాయం చేయడానికి ఆయన అక్కడికి వెళ్లియుండవచ్చు. భోజనం వద్ద యింకా యితరులు కూడా ఉంటారు. (లూకా (7:49 చూడు). క్రీస్తు అక్కడ బోధించాలనే ఉద్దేశంతో కూడా వెళ్లి ఉండవచ్చు.[4] భోజన సమయంలో ఏమి జరుగనైయుందో ఆయనకు ముందే తెలిసే అవకాశముంది. అక్కడికి దూసుకొని వచ్చే స్త్రీని ధైర్యపరచడానికే ఆయన అక్కడికి వెళ్లి ఉండవచ్చు. చివరిగా, ముందుగా గుర్తించినట్టే, అన్నిరకాలైన జనులతో, కడకు తన్ను వ్యతిరేకించే వారితో సహా – ప్రభువైన యేసు భోజనం చేస్తూ, మాట్లాడుతూ, సహవాసం చేస్తూ, సంతోషిస్తూ ఉండేవాడు (ఎంజాయ్ చేస్తుండే వాడు). శత్రువులను ప్రేమించుడని ఆయన తన శిష్యులకు బోధించాడు (మత్తయి 5:44), ఆలాటి ప్రేమకు ఆయన ఆచరణతో కూడిన ప్రదర్శననిస్తూ ఉండవచ్చు.

క్రీస్తు ప్రభువు సీమోను యింటికి ఎందుకు వెళ్లారనడానికి జవాబు "వీటన్నిటికి మించినదై" ఉండవచ్చు. ముఖ్యమైన వాస్తవమేమంటే, ఆహ్వానాన్ని అంగీకరించి పరిసయ్యుని యింట భోజనం చేయ ప్రభువు వెళ్లారు.

## ఆతిథ్యం చూపని వ్యక్తి

## (36బి, 44-46 వచనాలు)

36వ వచన చివర యిలా అంది: "ఆయన పరిసయ్యుని యింటికి వెళ్లి, భోజన పంక్తిని కూర్చుండగా," ఆయన ఇంటిలోనికి వెళ్లి భోజన పంక్తిని కూర్చుండక ముందు ఏమి జరిగిందో తరువాత కథలో తెలిసికొందాం.

ఆ దినాల్లో, ఇంట ప్రవేశించిన అతిథికి కొన్ని ఆచారాలు, కొన్ని మర్యాదలు జరుగుతూ ఉండేవి. వారి పరిస్థితులు ఆచారాలు వాటిని నియంత్రిస్తుండేవి. మొదట, ఆహ్వానించిన వాడు అతిథికి ఆహ్వానపు ముద్దునిస్తాడు (ఆది. 29:13; 45:15; 2 సమూ. 15:5; 19:39; మత్తయి 26:49; అపొ. 20:37; రోమా 16:16). ఆదిలో, ఇది బుగ్గమీద ముద్దులా ఉండేది.

తరువాత ఒక పళ్లెంలో నీళ్లు, ఒక తువ్వాలు ఏర్పాటు చేయబడేది. అతిథి కాళ్లుకడుగు కొని దానితో తుడుచుకునే వాడు (ఆది. 18:4; న్యాయాధి. 19:21; యోహాను 13:4, 5; 1 తిమోతి. 5:10). ఈ తక్కువ పనులు సాధారణంగా దాసులచే చేయబడుతుండేది.

దుమ్ముగా ఉన్న రోడ్లు మీద ప్రయాణం, మనుష్యులు చెప్పులతో నడవడంతో, అది అలా జరిగేదట. ఈలాటి ఆచారం అతిథికి సౌకర్యాన్ని, సత్కరించు యింటిని శుభ్రంగాను ఉంచుతుంది. అతిథికి సత్కరించు యింటివారు సౌకర్యంగా ఉండేలా చూస్తారు.

మూడవ మర్యాద, అది కామన్ కాకపోయినా, అతిథిని గౌరవించడానికి అతని తలకు నూనె అంటడంవంటి ఏర్పాట్లు ఉండేవి (కీర్తన. 45:7; 92:10; 104:15; 141:5; ప్రసంగి 9:8; ఆమోసు 6:6). గంటల తరబడి ఎర్రని ఎండలో వచ్చిన అతిథికి యిట్టి సేవ ఉండేది. ఈలాటి దయతో కూడిన కార్యక్రమం సేదదీర్చుతుంది.

క్రీస్తు ప్రభువు సీమోను యింటికి వచ్చినప్పుడు, వీటిలో ఏ ఒక్క మర్యాదయు ఆయనకు చేయలేదు. తరువాత ప్రభువు సీమోనుతో యిలా అన్నారు: "నేను నీ యింటిలోనికి రాగా నీవు నా పాదములకు నీళ్లియ్యలేదు ... నీవు నన్ను ముద్దు పెట్టుకొనలేదు ... నీవు నూనెతో నా తల అంటలేదు" (44–46 వచనాలు). తక్కిన అతిథిలు కూడా (49 వ.) అశ్రద్ధ చేయబడినట్టు లేదు. "నన్ను," "నా," అనే పదాలు క్రీస్తు మాత్రమే యిలాటి అవమానాన్ని పొందినట్టు గుప్తం చేస్తున్నాయి.

కొంతసేపు, ప్రభువు స్థానంలో నిన్ను నీవు వుంచుకుని ఆలోచించు. నిన్ను సీమోను యింట భోజనానికి పిలిచారు. వాస్తవానికి, నీవు ఆ యింటికి వెళ్లేలా నీకు అనుకూలత కుదిరేవరకు మాటి మాటికి నీకు ఆహ్వానం వచ్చింది. అయినా, నీవు ఆ యింటికి వచ్చేసరికి, నిన్ను ఆహ్వానించిన వ్యక్తి చిన్న చూపు చూచాడు. ఇతర అతిథులను ఉత్సాహంగా, వారిని కౌగలించుకొంటూ, ప్రేమగా ముద్దుపెట్టుకొంటూ, కాళ్లుకడుకునే స్థలం చూపుతూ, తలకు నూనె రాస్తూ మర్యాదలన్నీ జోరుగా చేస్తున్నాడు. అంత సేపు, నీవు ఒంటరిగా నిలబడి అలక్ష్యం చేయబడ్డావ్. భోజన సమయం వచ్చింది. నీవు ఎక్కడ కూర్చోవాలో తెలుసుకున్నావు – లేక అదీ కూడా జరుగలేదు. ఒక వేళ వచ్చినవారందరు తమ తమ సీట్లలో కూర్చునేవరకు నీవు వేచియుండవలసి వచ్చింది. మిగిలి ఉన్న స్థలంలో నీవు కూర్చున్నావు.

నీకు విరోధులైన జనులు చుట్టు ఉండే స్థలానికి నీవెప్పుడైనా వెళ్లావా లేక కనీసం దయగా లేని స్నేహ భావం కనుపరచని జనుల మధ్య ఉన్నావా? నీవు వేరే ఎక్కడైనా ఉంటే బాగుండేదే అని ఫీలయ్యావా? అలాటి మరుపురాని అనుభవాలు నాకు ఉన్నాయి.[5] సీమోను యింట క్రీస్తువారికి అలాటి ఫీలింగ్స్ వచ్చి ఉంటాయా? అలా వచ్చి ఉన్నా, అక్కడ తానున్న ఉద్దేశం నుండి ఆయనను అవి మరలించకుండ చూచుకున్నారు.

## ఏడ్చుచున్న స్త్రీ (36-39, 44-46 వచనాలు)

మనం కథను కొనసాగించకముందు, కొన్ని వివరాలు అవసరమై ఉన్నాయి. "భోజనపంక్తిని కూర్చుండిరి" అంటే, అర్థమేమి (36 వ.)? ఆహ్వానింపబడని అతిథి పెద్ద కష్టమేమీ లేకుండ లోపలికి ఎలా రాగలిగింది (37 వ.)? ఆమె వచ్చినప్పుడు, ఆయన తలకు బదులు, కాళ్ల వద్ద ఎందుకు చోటు చూసుకుంది (38 వ.)? మనం దృశ్యాన్ని ఏర్పరచవలసియుంటుంది.

మొదట, బల్లచుట్టు అతిథులున్నట్టు నీ మనస్సులో ఉంచుకో. భోజనానికి కూర్చుండడం, ఎడమ మోచేతిచే సపోర్టు చేయబడుతూ, ఎడమవైపుకు ఒరుగుట సహజమైన పొజిషన్ అయ్యుంటుంది. కుడి చేతితో భోజనం చేయడానికి యిది అనుకూలిస్తుంది. తన భోజనంవైపు త్రిప్పబడియుండగా, కాళ్లు దూరంగా పెట్టబడతాయి. ఇంకా రెండు సంగతులు ప్రస్తావింపబడాలి: పాదాలు చెప్పులు లేకుండా ఉంటాయి. అవి తలుపు నొద్ద విడువబడి ఉంటాయి. పురుషులు తప్ప మరెవ్వరు ఉండరు. ఒక వేళ స్త్రీలు అనుమతింపబడితే కేవలం వడ్డించడానికిగాని, వినోదకార్యకలాపానికి గాని అనుమతించబడతారు.[6]

తరువాత, తూర్పుదేశీయుల విందు యొక్క సాధారణమైన ఉద్రేకాన్ని తలంచు. మాట్లాడుకొనడం, నవ్వుకొనడం ఉంటుంది. వడ్డించేవారు వస్తూపోతూ ఉంటారు, రద్దీగా ఉంటుంది. వెలుపలనుండి కూడా జనులు దీన్ని గమనించే పరిస్థితి ఉంటుంది. పాశ్చాత్య దేశాలలో[7] ఉన్నట్టు, చాటున భోజన ఏర్పాటు ఆ రోజుల్లో లేదు. ఒక ప్రఖ్యాతిగాంచిన వ్యక్తి అక్కడ ఉన్నాడని తెలిసినప్పుడు ప్రేక్షకులు లోపలికి దూరి రావడం జరుగని పని ఏమీ కాదు. అందువలన ఆహ్వానంలేని పాపి తటాలున సీమోను విందు దగ్గర ప్రత్యక్షమవ్వడం సులభమే.

ఈ విషయాలు మనస్సులో ఉంచుకొని పాఠాన్ని కొనసాగిద్దాం: "ఆ ఊరిలో ఉన్న పాపాత్మురాలైన ఒక స్త్రీ, యేసు పరిసయ్యుని యింట భోజనమునకు కూర్చున్నాడని తెలిసికొని, యొక బుడ్డిలో అత్తరు" తీసికొనివచ్చింది (37 వ.).

ఈ స్త్రీ పాపాత్మురాలని పిలువబడింది. NASB మార్జినల్ నోట్స్‌లో "నీతిలేని స్త్రీ" అని ఉంది. ఆమె పాపములు "విస్తార"మని ప్రభువు తరువాత తెలిపారు (47 వ.). ఆమె పాపములు ఏవై ఉన్నా, అవి ఎల్లరికి తెలిసినవే; ఆమెకు చెడ్డపేరు ఉంది (39 వ.). "పాపి" అనేది "వేశ్యావృత్తికి" బదులు ఉపయోగించే పదమని ఎక్కువ మంది వ్యాఖ్యాన కర్తలు తీర్మానించారు.[8]

ఈ ఘోరమైన పాపికి యేసు ఎవరో తెలిసినట్టుంది. ఆయనచే ఆమె జీవితం మరలినట్టు కథనుండి విదితమైయుంది.[9] ఇంతకు మునుపు వారిద్దరు ముఖాముఖిగా కలిసి ఉండకపోవచ్చు.[10] కాని ఆయన మాట్లాడగా వినే అవకాశాలు ఆమెకు అనేకాలు ఉండవచ్చు.[11] పాపులు, సమాజం నుండి వెలివేయబడినవారి పట్ల ఆయన కనుపరచిన ప్రేమ ఆమె చూచింది (మత్తయి 11:5, 19 చూడు). దయతో కూడిన ఆయన ఆహ్వానాన్ని ఆమె వినియుండవచ్చు:

> ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సుగలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి (మత్తయి 11:28–30).

ప్రభువైన యేసును చూడాలనే బలీయమైన కోర్కె, పురుషులున్న చోటికి దూసికొని రావడం, తాను కార్చిన కన్నీళ్లు (37, 38 వచనాలు) – ఆ స్త్రీ హృదయంలో బలీయమైన

ఉద్వేగం ఉన్నట్టు రుజువులుగా నిలిచాయి. క్రీస్తును గూర్చి తెలిసికొనకముందు తన నిస్సహాయతను అర్థం చేసికొనడానికి ప్రయత్నించు: ప్రతి నూతన దినపు భయం, యితరుల పట్ల అయిష్టత, తనపై తనకే అసహ్యత కలిగియున్నట్టుంది. తరువాత క్రీస్తు ప్రభువు మాటలు విన్నది. సత్యమనే వెలుగు తనలో ఉన్న చీకటిని పారద్రోలినట్టుంది. విశ్వాసం (50 వ.) అనుమానపు స్థానంలోనికి వచ్చింది; దైవచిత్తానుసారమైన దుఃఖము (38వ.) లోకసంబంధమైన దుఃఖపు స్థానాన్ని ఆక్రమించుకొంది (2 కొరింథీ. 7:10). ఆమె జీవితం వింతగా మారిపోయింది! అది మరెన్నటికి వెనుకటివలె నుండదు!

ఒక సంగతి ఆమెకు కొదవగా ఉండినట్టుంది: అది తన అభినందనను వ్యక్తపరచు కునే అవకాశం. క్రీస్తు ప్రభువు ఆ ప్రాంతంలో ఉన్నట్టు ఆమెకు వినబడినప్పుడు, – అత్తరు బుడ్డిని తీసికొని సీమోను యింటికి త్వరపడి వచ్చింది. ఒకప్పుడు తన వృత్తియొక్క ఆయుధమైయుండవచ్చుగాని, యిప్పుడు తన ప్రేమను అభిమానాన్ని వ్యక్తపరచే సాధనంగా దాన్ని చేతపట్టుకొని వచ్చింది.

పరిసయ్యుని యింటికి చేరుకున్న మీదట, ఆ విందుసందడిలో ఆ జనంలో గుండా దూసుకొని రావడం ఆమెకు కష్టమనిపించినట్టు లేదు. కడకు ఆమె ప్రభువు వారిని గుర్తించింది. ఆయన ఉన్నచోటికి వెళ్లింది. రక్షకుని చెంతకు ఆమె వచ్చిన తోడనే, తన ఉద్వేగాలను ఆపుకోలేక పోయింది, తన కన్నీటి ధారలను నిలుపుకోలేక పోయింది. ఆమె కన్నీళ్లు వానలా కురిసాయి.

ప్రయాణం వలన మురికిగా ఉన్న ప్రభువు పాదాలమీద ఆమె కన్నీటి బిందువులను రాల్చింది, అవి ఆ దుమ్ముతో కలిసిపోయియుండవచ్చు. ఆమె తన కురులు విప్పింది. మురికిగా ఉన్న చోట్ల వాటితో తుడువ నారంభించింది. యూదా స్త్రీ బహిరంగంగా తన కురులను విప్పి ప్రదర్శించడం అవమానకరం.[12] కాని ఎవరేమనుకున్నా, తన తల వెంద్రుకలతో ఆయన పాదాలను తుడుస్తూనే ఉంది.

తరువాత ఆమె ఆయన పాదములను ముద్దుపెట్టుకొనసాగింది. ప్రభువు పాదాలను ఆమె ముద్దుపెట్టుకొంటుందంటే, అతి దయగా చూడబడే రాజకుమారుని సున్నితమైన పాదాలని నీవు భావించనవసరం లేదు. మోటుగా, కాయలుకాసిన, విరామంలేకుండా కాలినడకను తిరిగే బోధకుని పగుళ్ల పాదాలు సుమీ – ఈ సందర్భంలో రోడ్లమీద మట్టి దుమ్ము కొట్టుకొని వచ్చిన పాదాలే. 45వ వచనం ప్రకారం, ఆ నాజూకులేని పాదాలను ఆమె మాటి మాటికి ముద్దుపెట్టుకొంది. చివరిగా, ఆమె తన అత్తరు బుడ్డిని తెరిచింది,[13] ఆ సుగంధ తైలాన్ని ఆయన పాదముల మీద పోసింది.

సీమోను విందులో దీని ప్రభావాన్ని ఊహించడం కష్టమేమీ కాదు. బహిరంగ స్థలాల్లో పరిసయ్యులకు స్త్రీలతో ఏ సంబంధం ఉండదని గుర్తుంచుకో. అందులో ఆ సమాజంలో ఆ స్త్రీకి ఉన్న చెడ్డ పేరును జ్ఞాపకముంచుకో. దీనికి తోడు తన ఏడ్పులోను, ఆ కన్నీళ్లతోను పాదాలు తడిపి కురులతో తుడవడం, అత్తరు పోయడం వంటి కార్యాలు జనులను వెర్రెక్కించి ఉంటాయి. సంభాషణ స్తంభించిపోయి, ప్రతివారి కన్ను ఆ స్త్రీ మీదను ప్రభువు మీదను పడినట్టుంది.

ఇది క్రీస్తు ప్రభువుకు ఎలాటి ప్రభావాన్ని కనుపరచింది? ఆమె కన్నీళ్లు ఆయన

పాదాలపై రాలుతున్న ఆ స్త్రీని ఆయన అంతకు మునుపు ఎప్పుడైనా చూచి ఉంటరా? అతీతమైన, ఆచార సిద్ధముకాని వ్యక్తపరచబడే కృతజ్ఞతపట్ల ప్రభువువారి తొలి స్పందన ఎలాగుందో?

క్రీస్తు ప్రభువు యొక్క తొలి స్పందన ఎలాగుందో మనకు తెలియదు. అయితే సీమోనుపై అది ఎట్టి ప్రభావాన్ని కనుపరచిందో మనకు వినిపించబడింది. తన యింటిలో తగని ప్రదర్శన జరిగినట్టు పరిసయ్యుడు కలవరపడియుండవచ్చు – కాని అతడు కొంత సంతృప్తిచెందినట్టున్నాడు. యేసు ఏలాటి వ్యక్తియైయుంటాడనే ప్రశ్నలు అతనికి ఉండియున్నట్టయితే, ఆ ప్రశ్నలకు జవాబులు వచ్చాయి. "–ఈయన ప్రవక్తయైన యెడల తన్ను ముట్టుకొనిన యీ స్త్రీ ఎవతెయో ఎటు వంటిదో యెరిగియుండును; ఇది పాపాత్మురాలు అని తనలో తాననుకొనెను" (39 వ.).

సీమోనుకు సంబంధించినంత మట్టుకు, ఆ వాస్తవాలు రెండే రెండు తీర్మానాలకు అవకాశాన్ని కల్పించాయి: ఆ స్త్రీ ఎలాటిదో ఎరుగనందున ఆయన ప్రవక్తకాకుండా పోయైనా ఉండాలి[14] లేదా ఆమె ఎవరో ఎరిగియున్నా, ఆయన పట్టించుకొనక పోయైనా ఉండాలి. తరువాతది రైటైతే ఆయన మంచి వ్యక్తి అయ్యుండడు.[15] అయితే సీమోను ఎరుగని సంగతేమంటే – ఆమె ఎవతెయో, గతంలో తానెట్టిదైయుందో ఆయనకు బాగా తెలుసు అన్న విషయమే. సీమోను ఎవడో అతడేమైయున్నాడో కూడా ఆయనకు తెలుసు – అతనిని అందరి ఎదుట బయటపెట్టబోతున్నాడు.

## ఓ చిన్న కథ (40-50 వచనాలు)

తన్ను ఆహ్వానించినవాని ఆలోచనలనెరిగి, "యేసు – సీమోను, నీతో ఒక మాట చెప్పవలెనని యున్నానని అతనితో అనగా," (40ఎ వ.) ఆ పరిసయ్యునికి సంబంధించినంతమట్టుకు, నాటకం ముగిసింది, తన సమస్య పరిష్కారమయ్యింది. అతని మాటలలోని వ్యంగ్యం – "బోధకుడా చెప్పు"మనడంతో[16] విదితమయ్యింది (40బి వ.).

యేసు ప్రభువు ఒక చిన్న కథ చెప్పారు. అందులో ముగ్గురు వ్యక్తులున్నారు, చిన్న తంత్రముంది: "ఒక అప్పుయిచ్చువానికి యిద్దరు రుణస్థులున్నారు. ఒకడు అయిదు వందల దేనారములు[17] రెండవ వాడు ఏబది దేనారములు అచ్చియుండిరి. వారు అప్పు చెల్లించలేకున్నందున, వారిద్దరిని అతడు క్షమించాడు (41, 42ఎ వచనాలు). దేనారము అంటే ఒక సాధారణమైన వాని దినపు కూలి (మత్తయి 20:2 చూడు). అలాగున ఒకడు దాదాపు రెండు నెలలకూలి బాకీ పడ్డాడు; రెండవవాడు దాదాపు రెండు సంవత్సరాల కూలి బాకీ పడ్డాడు![18]

"అప్పిచ్చేవారు" సహజంగా స్నేహభావంతో ఉండరు; ధనార్జనపరుడుగాను, కఠిన హృదయుడుగాను నిర్దయుడుగాను అతడు చిత్రింపబడతాడు. పేదల మీద జీవనం గడుపుతూ, అంతులేని వడ్డీ వసూలు చేసికొంటూ, సమయానికి బాకీ చెల్లించనివారి విషయంలో ఏమాత్రం చనువు చూపని వాడుగా ఉంటాడు.

అలాటి పరిస్థితుల్లో ఒకడు తన రుణస్థులను యిద్దరినీ క్షమించాడట. "కాబట్టి

వీరిలో ఎవడు అతని ఎక్కువగా ప్రేమించునో చెప్పుమని అడిగెను" (42బి వ.).[19] అప్పుయిచ్చే వారిలో ఎక్కువమంది, నాడైనా, నేడైనా, "నాకు ప్రేమ అక్కరలేదు, నాకు డబ్బేకావాల"ని అంటారు.

అప్పు చెల్లించలేక పోవడం ఎప్పుడైనా తీవ్రమైన సమస్యయే.[20] తమ అప్పులు చెల్లించనందుకు మనుష్యులు చెరసాలలో ఉంచబడి హింసించిన సంగతిని మత్తయి 18:23-35 తెలుపుతుంది. అయితే క్రీస్తు ప్రభువు యొక్క చిన్న కథ ఎదురుచూడని మలుపు తిరిగింది – అప్పిచ్చేవాడు వారిద్దరిని క్షమించినట్టు ఆయన చెప్పారు. అప్పిచ్చేవారు కాళ్లు విరుగగొట్టడానికి, లేక చాతి ఎముకలు పగులగొట్టడంలో పేరు పొందారు గాని, "నీ అప్పు విషయం నీవేమీ ఆందోళనపడకు, దాన్ని మరచిపో" అనే వారు అరుదు! అయితే క్రీస్తు ఉపమానంలోని అప్పు యిచ్చేవాడు అసహజమైన దాన్ని చేశాడు.[21]

అప్పుడు ప్రభువు సీమోను వైపు తిరిగి, "కాబట్టి వీరిలో (ఆ ఋణస్థులలో) ఎవడు అతని (అప్పిచ్చిన వానిని) ఎక్కువగా ప్రేమించునో చెప్పుమని అడిగెను" (42బి వ.). ఆ పరిసయ్యునికి బోరుకొట్టి యుంటుంది. తన మనస్సులో, కథ నిస్సందేహంగా మతిహీనమైనది, ప్రశ్న బహుగా చిన్నది. "అతడెవనికి ఎక్కువ క్షమించెనో వాడే అని నాకు తోచుచున్నదని చెప్పగా" (43ఎ వ.).

"–నీవు సరిగా యోచించితివని" అతనితో ప్రభువు చెప్పారు (43బి వ.). "Judged" అనే మాటను అండర్‌లైన్ చేయి. సీమోను కేవలం బదులు చెప్పలేదు; అతడు తీర్పునే ప్రకటించాడు – తన మీదికి తాను తీర్పు తెచ్చుకున్నాడు. అతని సొంత మాటలే అతని దోషియని ఒప్పిస్తాయి.

ఆ స్త్రీ వైపు తిరిగి, సీమోనుతో (ప్రభువు) ఇట్లనెను – "ఈ స్త్రీని చూచుచున్నావే" (44ఎ వ.). ఆ పరిసయ్యుడు ఏమి యోచిస్తున్నాడో నేను ఊహించగలను. "ఏమి బుద్ధిలేని ప్రశ్న అది." నేను ఆ స్త్రీని ఎందుకు చూడడం లేదు? ఆమె నా భోజనపు విందు మర్యాదను పాడుచేసింది. నన్ను కలవరపరచింది! నేను యేసు యొక్క రియాక్షన్ను లక్షపెట్టకున్నట్టయితే, ఆమెను వెలుపలికి నెట్టివేసి యుండేవాడనే. తప్పక నేను ఆమెను చూస్తున్నానని తాను అనుకొంటూ ఉండవచ్చుగాని, అతడు నిజంగా ఆమెను చూచియుండలేదు, చూచాడా? తాను ఏమైయుండిందో దానితోనే అతని కండ్లు నిండియన్నాయిగాని, నిజంగా తన మార్పును అతడు చూచియుండలేదు. టెన్నిసన్ అనే పద్యకావ్య రచయిత యిలా అన్నాడు: "మారు మనస్సు పొందిన మనిషిని లోకమే నమ్మదు."[22]

ఆ స్త్రీ వైపు చూస్తు, సీమోనుతో ప్రభువు ఈ సంగతులు కొనసాగించి పలికాడు:

> నేను నీ యింటిలోనికి రాగా నీవు నా పాదములకు నీళ్లియ్యలేదు గాని, యీమె తన కన్నీళ్లతో నా పాదములను తడిపి తన తలవెంట్రుకలతో తుడిచెను. నీవు నన్ను ముద్దుపెట్టుకొనలేదు గాని, నేను లోపలికి వచ్చినప్పటి నుండి యీమె నా పాదములు ముద్దుపెట్టుకొనుట మానలేదు. నీవు నూనెతో నా తల అంటలేదు గాని ఈమె నా పాదములకు అత్తరు పూసెను (44బి-46 వచనాలు).

అప్పుడు ప్రభువు తాను చెప్పిన కథను వర్తింపజేశారు: "ఆమె విస్తారముగా

ప్రేమించెను గనుక ఆమె యొక్క విస్తార పాపములు క్షమించబడెనని నీతో చెప్పుచున్నాను. ఎవనికి కొంచెముగా క్షమింపబడునో వాడు కొంచెముగా ప్రేమించును." (47 వ.).

41, 42 వచనాల్లో ఉన్న ఉపమానాన్ని తిరిగి చూడు. బర్టన్ కఫ్‌మన్[23] ఈ వర్తింపును సూచించాడు:

> అప్పిచ్చువారు = మన ప్రభువైన యేసు క్రీస్తు
> 500 దేనారములు అచ్చియున్న వ్యక్తి = పాపాత్మురాలైన స్త్రీ
> 50 దేనారాలు అచ్చియున్నవాడు = పరిసయ్యుడు
> చెల్లించుటకు యిద్దరికి ఏమియు లేదు = పాపములలో బహు అల్పమైన దానిని సహా నైతిక సన్మార్గాలు చెల్లింపనేరవు.
> ఆయన యిద్దరిని ఉచితంగా క్షమించాడు = అందరికి దేవుని కృప పాపక్షమాపణ యొక్క ఏర్పాటును చేసింది.

ఈ ఉపమానంలోని ప్రతి వివరణ యొక్క ప్రాముఖ్యతను కనుగొనడానికి జాగ్రత్త వహింపవలసి యుంటుంది.[24] (ఈ సందర్భంలో, ఉదాహరణకు, చాటిలేని డబ్బును మార్చు గుణశీలము ప్రభువునకు లేదు.[25]) అయితే సూచింపబడిన సమాంతరాలు స్వారస్యంగా ఉన్నాయి.

కఫ్‌మన్ యొక్క వర్తింపు ఖచ్చితమైనదైతే, 450 దేనారముల వ్యత్యాసం సీమోను అంచనా అయ్యుంటుంది. వంద సార్లు లేక వెయ్యి సార్లు కాకపోయినా, పాపాత్మురాలైన స్త్రీ కంటె పరిసయ్యుడు 10 రెట్లయినా ఉత్తముడని అనుకొనియుండవచ్చు. అయితే అతడు నిజంగా ఉత్తముడైయున్నాడా? ఆ స్త్రీ శరీర సంబంధమైన పాపముల విషయమై దోషియైయుంది, అతడైతే ఆత్మసంబంధమైన పాపముల విషయమై దోషిగా ఉన్నాడు. ఆమె "చేయుట" అనే పాపం విషయంలో దోషి, కాని అతడైతే "చేయని" అనే పాపము విషయంలో (చేయవలసినవి చేయని దాని విషయములో) దోషిగా ఉన్నాడు. ఆమె దాదాపు ఒకే పాపానికి గుర్తింపు పొందింది గాని పరిసయ్యుడైతే విస్తరించిన పాపాలుగలవాడైయున్నాడు: గర్వము, స్వార్థపరత్వము, స్వనీతి, పరపక్షద్వేషము ఆత్మసంబంధమైన గ్రుడ్డితనం, వేషధారణ అనే వాటితో సతమతమౌతున్నాడు.

ఆ ఉపమానంలో ప్రస్తావించబడిన ప్రత్యేకమైన మొత్తాలు ముఖ్యమైనవి కావు. అందులో ప్రాముఖ్యమైన విషయమేమంటే – ఆ యిద్దరు రుణస్థులు "చెల్లించ లేక పోయారు." (47వ.) మరియు ఆలాగే, మనమందరం పాపులమే (రోమా 3:23). పాప రుణం చెల్లించడానికి తగినన్ని మంచి పనులు మనలో ఎవరం చేయలేం (రోమా 6:23ఎ). మనకు ఎంతో ప్రసాదించిన ఆయన యెదుట మనలో ప్రతి ఒక్కరు వట్టిచేతులతో నిలువవలసిందే.

మనకు కలిగిన నిరీక్షణ ఏమి? మన ఏకైక నిరీక్షణ ప్రభువు కృపయందు మాత్రమే సహజంగా అప్పు యిచ్చేవారు కనికరంగలవారు కారు – కాని దేవుడు కనికరముగలవాడై యున్నాడు. పౌలు చెప్పినట్టు, "తండ్రియైన దేవుని నుండియు మన ప్రభువైన యేసు క్రీస్తు నుండియు కృపయు కనికరమును సమాధానమును నీకు కలుగును గాక" (1 తిమోతి 1:2; 2 తిమోతి 1:2).

“ఆ ఉపమానము ఒక వ్యక్తి జీవితంలోని పాపపు మొత్తాలకు సంబంధించినది కాక, హృదయంలో పాపము యొక్క ఎరుకకు సంబంధించినదై యుంది.”[26] తన పాపము ఎంత విస్తారమైనదో ఆ స్త్రీ గాఢంగా ఎరిగినదైయుంది. అది ఆమె కన్నీటిచే రుజువు చేసింది. క్రీస్తు కొరకైన తన ప్రేమ పొర్లిపారింది. దానికి భిన్నంగా, వ్యక్తిగతమైన పాపపు ఎరుక లేకపోయింది, దోషాన్ని నేరస్థాపనగా అనుభవించడం లేదు, ప్రేమ కనుపరచాలనే బాధ్యత లేకున్నాడు. “పాపములన్నిటిలో మహాగొప్ప పాపం, పాపమును గూర్చిన స్పృహ లేకపోవడమే”నని ఒకడన్నాడు.[27]

ప్రభువుకు ఆతిథ్యం చేసినవాడు ఆయన నేర స్థాపనకు ఎలా స్పందించాడు? ఒకవేళ ఆ పరిసయ్యుడు నిరుత్తరుడైయుండవచ్చు. కనీసం అతనినుండి ఏ బదులు వచ్చినట్టు రికార్డు లేదు.

అప్పుడు క్రీస్తు నేరుగా ఆ స్త్రీతో తొలిసారిగా యిలా మాట్లాడాడు: “నీ పాపములు క్షమింపబడియున్నవి” (48 వ.). “నీ పాపములు క్షమింపబడినవి” అని అనలేదు, కాని “నీ పాపములు క్షమింపబడియున్నవి” అని అన్నాడు. ముందుగా సూచింపబడినట్టు, గతంలో ఆమె పాపములు, ఆమె విస్తారమైన పాపములు ఆమెకు క్షమింపబడినవి లేనియెడల ఆమె అంత గొప్ప ప్రేమను కనుపరచియుండేది కాదు” అని ప్రభువు అన్నట్టు యెరూషలేము బైబిలు కోట్ చేస్తుంది (47 వ.).

పాపక్షమాపణను పొందడంలో ప్రేమ అనేది ప్రధానమైన భాగమైయుంది (యోహాను 14:15; 1 యోహాను 5:3). అయితే ఈ కథలో నొక్కి చెప్పబడిందేమంటే, పాప క్షమాపణను అభినందించడం వలన ప్రేమ పుట్టుతుంది. “ఎవనికి కొంచెముగా క్షమింపబడునో, వాడు కొంచెముగా ప్రేమించు”ను (లూకా 7:47బి).

తన పాపములు క్షమింపబడియున్నవి అని ఆమెతో ప్రభువు చెప్పినప్పుడు, మిగిలిన అతిథులు అపహాస్యానికి దిగారు. “-పాపములు క్షమించుచున్న యితడెవడని తమలోతాము అనుకొనసాగిరి[28]” (49బి). పాపాలు క్షమించడమనేది దేవునికున్న అధికారం మాత్రమేనని వారి యోచన.[29]

తక్కినవారిని అలక్ష్యం చేసి, “నీ విశ్వాసము నిన్ను రక్షించెను” (50ఎ వ.) అని ప్రభువు ఆమెతో అన్నారు. ప్రభువును చూచి ఆయన మాటలు వినడంతో ఆమెకు విశ్వాసం వచ్చినట్టుంది (రోమా 10:17). ఇప్పుడు ఆ విశ్వాసము వ్యక్త పరచబడింది. గలతీ. 5:6లోని సూత్రాన్ని ఆమె ప్రదర్శించింది:“ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును.”

అటు పిమ్మట, “సమాధానముగలదానవై వెళ్లుమని ఆ స్త్రీతో (క్రీస్తు) చెప్పెను” (లూకా 7:50బి). “సమాధానములోనికి వెళ్లు”మని ఆయన అక్షరార్థంగా చెప్పారు.[30] గతంలో ఆమె మనస్సులోను, హృదయంలోను సమాధానం లేకుండా పోయింది. ఇప్పుడైతే ఆమెకు సరిక్రొత్త ప్రారంభం అనుగ్రహింపబడింది (2 కొరింథీ. 5:17; రోమా 5:1).

క్రీస్తు ఆమె పాపాలకు మెరుగు దిద్దలేదని స్పష్టంగా చెప్పనిమ్ము. అవి “విస్తారము’ ’లని ఆయన తెలిపారు (లూకా 7:47). ఆమె పాపాలు అల్పమైనట్టు కొట్టివేయకుండ, పాపము చేయమానుకునే ఉద్దేశాన్ని కలిగించారు. మరో సందర్భంలో, పాపం చేసిన

మరొక స్త్రీని ప్రభువు ఎదుర్కొన్నప్పుడు, ఆమెను పంపివేస్తూ, “ఇకను పాపము చేయకుమని ఆమెతో చెప్పెను” (యోహాను 8:11బి). ఆ సందర్భంలో కూడా అదే హెచ్చరిక గుప్తం చేయబడింది.

## ప్రేమపై పాఠాలు

ప్రభువు గద్దింపు సీమోనుపై ఏదైనా ప్రభావాన్ని కనుపరచిందా? ఆ గడియనుండి ఆ స్త్రీ దైవభక్తిగల జీవితాన్ని జీవించిందా? అలా మనం నిరీక్షిస్తాం. అయితే ఆ విషయంపై లేఖనమేమీ చెప్పలేదు. మన కుతూహలాన్ని తీర్చడానికి బైబిలు రాయబడలేదు లేదా అందులో పాల్గొన్న వారిని మెచ్చుకొనడానికో ఖండించడానికో కూడ రాయబడలేదు. మనలో ప్రతి ఒక్కరి హృదయాన్ని పరిశీలించుకొనడానికి అవి వ్రాయబడ్డాయి. మనలో ప్రతి ఒక్కరం ఈ క్రింది ప్రశ్నలను అడుగుకొందాం.

(1) నా పాపములు ఎంత విస్తారమైనవో నేను గ్రహించానా? సీమోనైతే గౌరవం అనే దానిపై తొందర కలిగియున్నాడు. నన్ను అపార్థం చేసికోవద్దు. గౌరవమనేది కోరతగిందే. అయితే నీతికి అది అల్పమైన ప్రక్షిప్తం. తన పాపాన్ని గుర్తించగల భక్తిహీనమైన పాపియొక్క హృదయాన్ని చేరడంకంటే గౌరవముగల పాపి హృదయాన్ని చేరడం అంతులేనంత కష్టమైయుంటుంది. “నా పాపము ఎంతో గొప్పది, ప్రభువా” అని మనలో ప్రతి ఒక్కరు చెప్పాలి.

(2) నా పాపములు క్షమింపబడడమనే అద్భుతాన్ని నేనెరుగుదునా? ఈ వారపు పాఠ్యభాగంలో క్రీస్తు ప్రభువు అనేకమైన అద్భుతాలు చేశారు. ఆయన ఒక శతాధిపతి సేవకుని బాగుచేశారు; ఆయన ఒక మృతుని బ్రదికించారు; ఆయన అనేక అద్భుతాలు చేశారు – అయితే మహాగొప్ప అద్భుతమేమంటే, ఒక పేద స్త్రీ పాపక్షమాపణ అనే సమాధానాన్ని పొందేలా ఆయన పాపాత్మురాలికి సహాయం చేశారు.

ఇద్దరు అప్పు ఉన్నవారు అనే ఉపమానం పరిపూర్ణమైన సమాంతరాన్ని వాస్తవ లోకంలో కనుగొనలేమని నేను ముందుగానే సూచించాను. ఇక్కడ మరొక ఉదాహరణ ఉంది. అప్పిచ్చువాడు “–అప్పు క్షమింపబడింది” అని చెప్పగలడు. దేవుడు అలా చెప్పలేదు. అయితే, మన పాపరుణం తీర్చబడాలి – తన కుమారుని సిలువ మరణం చేత అది చెల్లింపబడవలసియుంది (యోహాను 3:16; 2 కొరింథీ. 5:21; కొలస్సీ. 2:14)! “చెప్పశక్యముగాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము” 2 కొరింథీ. 9:15 అని మనలో ప్రతి ఒక్కరం చెప్పుదాం.

(3) ఎక్కువగా క్షమింపబడి, నేను ఎక్కువగా ప్రేమిస్తున్నానా? సిలువ కథ సామాన్యమైనదైపోతే, మన హృదయాలు భక్షించే ఆశతో మన హృదయాలను ఎన్నడూ నింపలేవు. ప్రభువైన యేసు మనలను ప్రేమిస్తున్నట్టు అర్థం చేసికొందాం (రోమా 8:37), ఆయనను ప్రేమించడంలో కొనసాగుదాం (ప్రకటన 1:5). ఆయన కొరకైన మన ప్రేమను అనుదినం నూతన పరచుకుందాం. “నా ప్రేమలేని హృదయాన్ని ప్రేమతో నింపండి, ప్రభువా” అని ఆయనతో చెప్పుదాం.

(4) నా ప్రేమను వ్యక్తపరచుతున్నానా? సీమోను యింటిలో ఉన్న అనేకమందికి ఆశ్చర్యమును కలవరం కలిగించేలా ఆ స్త్రీ అభినందన సంజ్ఞలు ఉండి పోయాయ్. కొందరు ఆమె మతి స్థిమితత్వానికి ఆశ్చర్యపడియుండవచ్చు. ఏదియేమైనా, నిజమైన ప్రేమ దానికయ్యే ఖరీదును లక్ష్యపెట్టదు. అమితవ్యంలో అది తన్ను వ్యక్తపరచుకుంటుంది. "నా ప్రేమను కనుపరచుకొనడానికి నాకు సహాయము చేయండి, ప్రభువా" అని మనలో ప్రతిఒక్కరం చెప్పుదాం.

## ముగింపు

ఈ ప్రసంగపు ఆరంభంలో, మనకు తెలిసినంతవరకు, భోజన ఆహ్వానాన్ని ప్రభువు ఎన్నడు నిరాకరించినట్టు లేదని నేను గుర్తించాను. ప్రకటన 3:20లో క్రీస్తు ప్రభువు అద్భుతమైన ఆహ్వానం నాకు జ్ఞాపకం వస్తుంది: "ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసినయెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము." ప్రభువైన యేసు నీతో భోజనం చేయగోరుతున్నారు, అయితే మొదట నీవు ఆయనను నీ జీవితంలోనికి ఆహ్వానించు.[31]

నీవు ఈ ఆహ్వానాన్ని ప్రభువుకు యిచ్చియుండని యెడల, నీ విశ్వాసం ప్రేమద్వారా పనిచేయవలసిన అవసరముంది (గలతీ. 5:6 చూడు). ఆయన చిత్తానికి లోబడడంవలన నీ విశ్వాసాన్ని, ప్రేమను వ్యక్తపరచు (యోహాను 14:15; మత్తయి 7:21). నీ పాపముల విషయమై మారుమనస్సు పొందు (లూకా 13:3). దేవునికి విరిగి నలిగిన హృదయం కావాలి (కీర్తన. 51:17). ప్రభువునందు నీ విశ్వాసాన్ని ఒప్పుకొని బాప్తిస్మం (నీటిలో ముంచడం) పొందు – పాపక్షమాపణ కొరకు (అపొ. 2:38; 8:37).

నీవు క్రైస్తవుడుగా నమ్మకస్థుడవు కాకున్నట్టయితే, నీవు క్రీస్తును నీ జీవితంలోనుండి వెలుపలికి నెట్టి వేశావ్. మారుమనస్సు పొంది, ఒప్పుకొని, ప్రార్థనద్వారా ఆయనను నీ జీవితంలోనికి తిరిగి నీవు ఆహ్వానించవచ్చు (1 యోహాను 1:9; అపొ. 8:22; యాకోబు 5:16) "గనుక నీవు ఆసక్తి కలిగి మారుమనస్సు పొందుము" (ప్రకటన 3:19బి).

క్రీస్తు ప్రభువు నీ కొరకు ఏమి చేశారో దాని విషయంలో నీ అభినందనను నేటి వరకు వ్యక్తపరచక పోయినట్టయితే, దాన్ని జరిగించడానికి యిదే అనుకూల సమయం (2 కొరింథీ. 6:2 చూడు).

సూచనలు

[1]దీనిని ప్రసంగించునప్పుడు హాస్యాన్ని ఉపయోగించు. [2]సీమోను "ప్రవక్త" అనే పదాన్ని ఉపయోగించాడు (లూకా 7:39). నాయీనులో వాడిన మాటలను అతడు వినియుండవచ్చు. [3]సీమోను ప్రసిద్ధిగాంచినవారిని జతకూడ్చేవాడని బార్క్లె అన్నాడు (William Barclay, *The Gospel of Luke*, rev. ed., The Daily Study Bible Series [Philadelphia: Westminster Press, 1975], 94). [4]దేహంలో ఉన్నప్పుడు దైవీకమైన కొన్ని సహజ గుణాలను

వదలుకున్నాడు (ఫిలిప్పీ. 2:6, 7; మార్కు 13:32). అయినా, ఆయన మనస్సులను ఎరుగగలరు (యోహాను 2:25). ఇతరులను గూర్చి మానవాతీతమైన తెలివి (యోహాను 1:48; 4:17, 18). కొంతవరకు ఆయన భవిష్యత్తును ఆయన చూడగలడు (యోహాను 6:71; మార్కు 8:31). [5]ఇలాటి అనుభవం ఉన్నయెడల కొన్ని వివరాలను యివ్వు. [6]ఉల్లాసపరచడానికి సంబంధించి మత్తయి 14:6 చూడు. [7]వేసవి కాలంలో ద్వారాలు, కిటికీలు తెరిచి ఉంచుతారు. ప్రజలు తిరుగుతుంటారు. [8]మన మందరం పాపులమే (రోమా 3:23). అయితే ఆ స్త్రీ యొక్క పాపాలు సాధారణమైనవి కావు. ఆమె పాపాలు ఆమెను అపకీర్తిపాలు చేశాయి. [9]ఎక్కువగా క్షమింపబడినవారు ఎక్కువగా ప్రేమిస్తారని యిద్దరు రుణస్థుల ఉపమానం బోధిస్తుంది. (లూకా 7:47). ఆమె గదిలోనికి ప్రవేశించినప్పటినుండి ఆమె తన ప్రేమను క్రీస్తు ప్రభువువారికి కనుపరచడాన్నిబట్టి ఆమె అంతకుమునుపే క్షమాపణను పొందినట్టుంది. [10]లూకా 7:48, 50ని చదివినప్పుడు నాకు ఈలాటి భావన కలిగింది.

[11]"పట్టణము" అనేదానికి వివరాలు యివ్వలేదు (లూకా 7:37). [12]యూదా బాలిక పెండ్లి అయిన రోజున తన జుట్టును ముడివేస్తుంది. ఆ తరువాత బహిరంగంగా ఆమె జుట్టు క్రిందికి దించినట్టు ఎన్నడు కన్పించదు. [13]ఆలాటి సీసాను తెరవడం పగులగొట్టడం వలనే (మూతివద్ద) [14]ఆత్మలను వివేచించడం ప్రవక్తయొక్క వరములలో ఒకటైయుంది (1 రాజులు 14:1-6). ఇది ప్రత్యేకంగా మెస్సీయ విషయంలో నిజమైయుండాలి (యెషయా 11:2-4). [15](దైవ ప్రేరేపితం కాని) రబ్బీయుల పారంపర్యాల ప్రకారం, పాపాత్ముారాలైన స్త్రీచే తాకబడితే, కర్మకాండ రూపంగా అపవిత్రుడైయుండాలి. [16]"Teacher" (ఉపదేశకుడు) అనేది గ్రీకు అక్షరార్థమైన తర్జుమా. గౌరవపదమైన ఈ బిరుదును సీమోను ప్రభువుకు వినియోగించాడు. సరియైన భావంతో అతడు ఉపయోగించకపోవచ్చు. [17]కొన్ని తర్జుమాలు తదితర నాణ్యాలను వాడింది. మూల ప్రతిలో "దేనారం" అని ఉంది. [18]నీవు నివసించే ప్రాంతంలోని దిన కూలితో లెక్కించు. [19]నేర్చుకొనుటకు వీలగు రూపంలో యేసు కథయొక్క సారాంశాన్ని చెప్పుమని వారిని ఆలోచించేలా చేసాడు. [20]నీ ప్రాంతానికి అనుకూలమైన దానిని ఉపయోగించు.

[21]సాధారణంగా నిజమైన వాటిని యేసు ఉపమానంలో ఉపయోగించారు (మత్తయి 20:12). [22]Alfred, Lord Tennyson, *Geraint and Enid*; Quoted in W. Emery Barnes, *The Forgiveness of Jesus Christ* (New York: Macmillan Co., 1936), 53. [23]Adapted from James Burton Coffman, *Commentary on Luke* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1975), 147. [24]"క్రీస్తు జీవితం, భాగం 3లో" ఉపమానాల చర్చను చూడు. [25]సీమోను క్షమింపబడ్డాడని బోధించుటకు ఉపమానమును ఉపయోగించరాదు. ఉపమానం గురించి ఈ సంచికలోని చర్చను చూడు. [26]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary*, vol. 1 (Wheaton, Ill.: Victor Books, 1989), 198. (Emphasis his.) [27]William, Barclay, *The Gospel of Luke*, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminister Press, 1975), 95. [28]వారు ఆలోచించారా లేక ఒకరికొకరు చెప్పుకున్నారా అనేది స్పష్టంగా లేదు. [29]మరోసారి క్రీస్తు ప్రభువు దేవునితో సమానత్వాన్ని చెప్పుకున్నాడు (మార్కు 2:5-12 చూడు). [30]eis అని 50వ వచనంలోని గ్రీకు పదం "into" "లోనికి" అనేది అక్షరార్థం.

[31]"మొదట స్వాగతం చెప్పే మాపు అనే లోకోక్తి వేయాలి" అనే సామెత మా ప్రాంతంలో ఉంది.